# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ వెంకటయ్య

పశుసంవర్ధక మండల వైద్యాధికారిని రేఖా రసజ్ఞ






# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

శుక్రవారం 17 అక్టోబర్ 2025 పేజీలు : 5


# కల్తీ కల్లుతో ప్రజల ప్రాణాలతో చెలగాటం



జాతీయ రహదారిని సైతం వదలకుండా మత్తు పానీయాలను విక్రయిస్తూ సంపాదనే లక్ష్యంగా ముందుకు సాగుతున్న వైనం ఇది. అల్లదుర్గం మండలంలో కల్తీకల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. స్వచ్ఛమైన కల్లుకు బదులు ప్రాణాంతకమైన మత్తు పదార్థాలను కలుపుతూ కృత్రిమ కల్లును తయారు చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ధనర్జనే లక్ష్యంగా కొందరు వ్యాపారులు కల్తీ కళ్ళు తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. గీత కార్మికులకు శిక్షణ లేకుండా లైసెన్సులు ఇవ్వడం వల్ల నిజమైన కార్మికులకు అన్యాయం జరుగుతుందని విమర్శలు ఉన్నాయి.



## పోషణతో పుష్టి ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యం



- గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల్లో
- పౌష్టికాహార అవగాహన అవసరం
- కలెక్టర్ పి. ప్రావీణ్య.
- పిల్లలు బాగుంటేనే దేశం బాగుంటుంది ఎంపీ రఘునందన్ రావు.
- ఆరోగ్య సమాజ నిర్మాణంలో అంగన్వాడీ
- సిబ్బంది పాత్ర కీలకం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## పటాన్ చెరులో ప్రారంభమైన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలు



- క్రీడలకు ఆతిథ్యం అందించడంపై ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పై ప్రశంసల జల్లు
- ముఖ్య అతిథులుగా హాజరైన మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్..
- తరలివచ్చిన 33 జిల్లాల క్రీడాకారులు.. వ్యాయామ ఉపాధ్యాయులు
- ఆకట్టుకున్న మార్చ్ ఫాస్ట్.. సాంస్కృతిక కార్యక్రమాలు..
- విద్యార్థి దశ నుండే క్రీడల పై ఆసక్తి పెంపొందించాలి..
- 150 కోట్ల జనాభాలో క్రీడాకారుల ప్రాతినిధ్యం పెరగాలి..
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు .. క్రీడల ద్వారా అద్భుత అవకాశాలు
- సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య.. రాష్ట్ర, జాతీయ క్రీడలకు కేంద్రంగా పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- మూడు రోజులపాటు వాలీబాల్, కబడ్డీ అంశాల్లో రాష్ట్రస్థాయి క్రీడలు

# కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితం అందివ్వాలి

మండల నాయకులు కే. రాజయ్య.

**కొండాపూర్ ప్రజా జ్యోతి** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను తొలగించాలంటూ గురువారం సిఐటియు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం సిఐటియు ఆఫీసులో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి అనంతరం మండల నాయకులు కే రాజయ్య మాట్లాడుతూ.. జీవో నెంబర్ 51 సంవరించి మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలి పాత కేటగిర్లన్నిటిని కొనసాగించాలి గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం అందించే సరుకులు, సబ్బులు, బెల్లం, సంవత్సరానికి రెండు జతలు బట్టలు, బూట్లు,నూనె,ప్రతి కార్మికుడికి 500 మంది చొప్పున ఒక కార్మికుడికి రూ. 9,500 జీతం ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు. సభలో పంచాయతీ కార్మికులతో చర్చిస్తుండగా వారికి అవి ఏమి అందడం అధికారులు వెయ్యి రూపాయలు కట్ చేస్తున్నారని తమ దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. వెంటనే వారికి అంతే ఇవ్వాల్సిన సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికునికి మంజూరు చేయాలి ఆరోగ్యానికి గురి అయి చనిపోయిన కార్మికుడికి దాన సంస్కారాల కింద 20వేల రూపాయలు పనిచేసే క్రమంలో




ప్రమాదాలు జరిగి కార్మికులు మరణిస్తే 20 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలి వారి స్థానంలో కుటుంబీకులనే పనిలో పెట్టుకోవాలి రిటర్మెంట్ బెనిఫిట్ ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యాలు గ్రామపంచాయతీ కలిగించాలి కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చినటువంటి వాగ్దానాలు తూచా తప్పకుండా అమలు చేయాలి వారికి జీతం తక్కువ అంటే అందులో పట్టుకొని ఇవ్వడం దుర్మార్గమని అన్నారు. ప్రతి ఒక్క కార్మికుడికి ఈఎస్ఐపీఎఫ్, ఇన్సూరెన్స్ లు చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలోసంజీవులు వెంకయ్య,విజేందర్,కృష్ణ, కమలమ్మ, సంతోష ఆంజనేయులు కిషన్ సంతోష భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు మనోధైర్యం తెలిపి
# 5 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేసిన ఆపద్బాంధవుడు.

తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త

**శివ్వంపేట ప్రజా జ్యోతి అక్టోబర్ 16:** శివంపేట మండలంలోని ఇటీవల అనారోగ్యంతో మరణించిన వారి కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులు శివంపేట్ తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా. మండలంలోని బిఖ్య తండా గ్రామపంచాయతీ పరిధిలో, ధనావత్ ధన్ సింగ్, నాను అనారోగ్యంతో మరణించడం జరిగింది. ప్రతి కుటుంబానికి 5000 చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. అలాగే గంగాయపల్లి గ్రామపంచాయతీ లోని ఎండి మైమద్, సైదుగారి బాలయ్య, ఇటీవలే మరణించిన విషయం పవన్ గుప్తా ద్వారా విషయం తెలుసుకొని 10000/- లు ఆర్థిక సాయం అందజేశారు. పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ పదవిలో ఉన్నా లేకున్నా ప్రతిరోజు ప్రజాసేవలో కష్టమొచ్చినా ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని



చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు సుశీల సురేష్ గ్రామ శాఖ అధ్యక్షుడు మోహన్ నాయ క్ హనుమంతు విట్టల్ లక్ష్మణ్. బీక్య తాండ, మాజీ వార్డ్ మెంబర్ కిషన్ కోలా పింక్, యువ నాయకులు రాజేందర్ కే రాజు కే బీక్య దుర్గ్య జై సింగ్ బాల్ సింగ్,చందర్, కూన్య ,సాల్య డి సురేష్ ,రవీందర్, సామ్య,సాక్రియ,తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ లిటరసీ ప్రాజెక్ట్ సందర్శించిన నాలెడ్జ్ హబ్ మేనేజర్ రవిమణి

**వనపర్తి :** ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ బెంగళూరు వారి సహకారంతో వనపర్తి జిల్లాలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న ప్రోగ్రాంలో భాగంగా నాలెడ్జ్ ఆఫ్ మేనేజర్ రవిమణి రెండు రోజులు అంగన్వాడి సెంటర్స్, సైన్స్ కిట్స్ ,కంప్యూటర్ హబ్ ఐసిటి, చైల్డ్ క్లబ్, కెరియర్ గైడెన్స్, హెల్ప్ డిస్కవరీ వాటిని గురించి వనపర్తి, పెబ్బేర్ ,సూగుర్, ఆమడబాకుల సెంటర్స్ ని సందర్శించడం జరిగింది. దీనిలో భాగంగా మాడల్ అంగన్వాడీలో ప్రీస్కూల్ యాక్టివిటీ, ప్రికాస్ట్, లోకాస్ట్ మెటీరియల్ ఉపయోగిస్తూ పిల్లలకు యాక్టివిటీస్ నేర్పించడం, ఆటపాటలతో విద్య పనితీరును పరిశీలించడం జరిగింది. సైన్స్ కిట్టు లో విద్యార్థులకు సైన్స్ ప్రయోగాలు టీచర్స్ కి ఇచ్చిన ట్రైనింగ్ పిల్లలకు ఎంతవరకు అర్థవంతంగా చెబుతున్నారో సైన్స్ కిట్టుల యొక్క ఉపయోగాలు ఏ విధంగా ఉన్నాయో చూడడం జరిగింది. భాగంగా కంప్యూటర్ బేసిక్స్, కంప్యూటర్ ని ఉపయోగించి పుస్తకంలో ఉన్న సారాంశాన్ని కంప్యూటర్లో డ్రాయింగ్ రూపంలో సులభంగా అర్థమయ్యే విధంగా ఉపయోగించిన విధానాన్ని పరిశీలించడం జరిగింది.

## మెటా ఫండ్ పేరుతో ఆన్‌లైన్ కాయిన్ మోసం

**కింగ్‌పిన్ అరెస్ట్**

**సుమారు రూ. 25 నుండి 30 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టి మోసపోయిన బాధితులు?**

**కరీంనగర్ :** ఆన్‌లైన్‌లో మెటా ఫండ్ అనే నకిలీ కాయిన్ యాప్‌ను సృష్టించి, అధిక లాభాల ఆశ చూపి ప్రజల నుండి సుమారు రూ. 25 కోట్ల నుండి 30 కోట్ల వరకు పెట్టుబడులు వసూలు చేసి మోసం చేసిన కేసులో ప్రధాన నిందితుడు వరాల లోకేశ్వర్‌రావు మల్కాజ్‌గిరి, హైదరాబాద్ నివాసి ను కరీంనగర్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు.సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ల తయారీలో నైపుణ్యం కలిగిన లోకేశ్వర్‌రావు, కరీంనగర్‌కు చెందిన తులసి ప్రకాష్, బూర శ్రీధర్, దాసరి రాజు, దాసరి రమేష్, కట్ల సతీష్ లతో కలిసి ఈ మోసానికి ప్రణాళిక రచించారు.మోసం వివరాలు:లోకేశ్వర్‌రావు నకిలీ మెటా ఫండ్ ఆన్‌లైన్ యాప్‌ను, కాయిన్లను సృష్టించారు. రూ. 90,000 పెట్టుబడికి 1,000 కాయిన్లు ఇస్తామని, నెల రోజుల్లో మూడు రెట్లు లాభంతో అమ్ముకోవచ్చని ప్రజలను నమ్మించారు. బాధితులను నమ్మించడానికి రిసార్ట్‌లు, గోవా, విదేశీ ట్రిప్‌లకు తీసుకెళ్లి ప్రలోభాలకు గురిచేశారు.

## రాజీపేట నగేష్ ను సన్మానించిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త!

నంది అవార్డు అందుకున్నందుకు అభినందనలు

మరింత బాధ్యతగా మండలానికి సేవ చేయాలనీ సూచన..




**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 16:** మండల కేంద్రమైన శివ్వంపేటకు చెందిన రిపోర్టర్ రాజీపేట నగేష్ బంగారు నంది అవార్డు అందుకోవడం ఎంతో అభినందనీయమని మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త అన్నారు. శివ్వంపేట మండల అక్షర విజేత న్యూస్ పేపర్ విలేకర్ రాజిపేట నాగేష్ ఇటీవలే మాక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నందమూరి తారకరామారావు కళా ప్రాంగణంలో తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల గద్దర్,ఎమ్మెల్సీ దయాకర్ రావు దంపతుల చేతుల మీదుగా నంది అవార్డు అందుకున్న శుభ సందర్భంగా గురువారం మాజీ జడ్పీటీసీ మహేష్ గుప్త శాలువాలతో రాజిపేట నాగేష్ ను ఘనంగా సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త మాట్లాడుతూ మండల ప్రజలకు వార్తల పరంగా ఎన్నోరకాలుగా సేవలందిస్తున్న రాజీపేట నాగేష్ ఇలాంటి ఉత్తమ అవార్డు అందుకోవడం సంతోషకరమని ఆయన అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ,ప్రతినిత్యం ఎన్నో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఎనలేని కృషి చేసిన నగేష్ కు మ్యాక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఉత్తమ అవార్డు అందించడం పట్ల సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామని ఆయన అన్నారు. నంది అవార్డు రావడమంటేనే మనపై మరింత బాధ్యత పెరిగిందని భావించి ప్రజా సమస్యలు, ప్రజల అవసరాల గురించి మరిన్ని వార్త కథనాలను రాయాలని ఆయన సూచించారు. భవిష్యత్తులో మరెన్నో ఉత్తమ అవార్డులు అందుకుని శివ్వంపేట మండలానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్,స్థానిక గ్రామ తాజామాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,తాజా మాజీ ఉప సర్పంచ్ రాజిపేట పద్మ వెంకటేశ్వర్ ముదిరాజ్,మాజీ ఉపసర్పంచ్ బాసంపల్లి రామా గౌడ్,గ్రామ బిరాస అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య,పబ్బా మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు..

## కరీఫ్ వానాకాలం ధాన్యం కొనుగోలు ప్రణాళికలు సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**జగిత్యాల :** కరీఫ్ వానాకాలం ధాన్యం కొనుగోలు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు.గురువారం జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయంలో వానకాలం మరియు యాసంగి 2024-2025 సీఎంఆర్ చెల్లింపు, పై ప్రస్తుతం వానాకాలం 2025-26 వరిధాన్యం కొనుగోలు విషయంలో రా మరియు బాయిల్డ్ రైస్ మిల్లర్లుతో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్,అదనపు కలెక్టర్ బి.ఎస్ లత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం 2025-26 సీజన్ నందు 666500 ఎంటీఎస్ ల వరిధాన్యం కొనుగోలు కొరకు ప్రణాళిక సిద్దం చేయడం జరిగిందని

# గీతంలో ఎన్ సి సి కార్యాలయం ప్రారంభం

ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి (అక్టోబర్16)** గీతం (డీమ్డ్ టు బీ యూనివర్సిటీ), హైదరాబాదులో నూతనంగా నిర్మించిన నేషనల్ క్యాడెట్ కోర్ (ఎన్‌సీసీ) కార్యాలయాన్ని గురువారం లాంఛనంగా ప్రారంభించారు. అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, ఆతిథ్య క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ రుబ్బిన్ కత్తిరించి కార్యాలయాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డీ.ఎస్.రావు మాట్లాడుతూ విద్యార్థులు అకాడమిక్ రంగంలోనే కాకుండా దేశసేవకు, క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచే ఎన్‌సీసీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనడం గీతం విశ్వవిద్యాలయానికి గర్వకారణమని పేర్కొన్నారు. అత్యాధునిక సదుపాయాలతో, విశాలంగా నిర్మించిన ఈ కొత్త కార్యాలయం ద్వారా క్యాడెట్లకు మెరుగైన శిక్షణ వాతావరణం లభిస్తుందని తెలిపారు. అంబికా ఫిలిప్ మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న ఎన్‌సీసీ క్యాంపులల్లో విశేష ప్రతిభ కనబరుస్తూ గీతంకు, సంగారెడ్డి బెటాలియన్‌కి మంచి పేరు తెచ్చారని



ప్రశంసించారు. ఇకపై మరింత ఉత్సాహంతో ముందుకు సాగి, దేశభక్తి, నాయకత్వ విలువలను మరింతగా పెంపొందించుకోవాలని విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్.ఆర్. వర్మ, స్పోర్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నారాయణరావు, కేర్‌టేకింగ్ ఆఫీసర్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. కొత్త ఎన్‌సీసీ కార్యాలయం ప్రారంభం సందర్భంగా క్యాడెట్లు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పటాన్ చెరు లో ప్రారంభమైన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలు

పటాన్ చెరు/ప్రజాజ్యోతి 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి కబడ్డీ వాలీబాల్ పోటీలు పటాన్ చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. నిరంతరం క్రీడల అభివృద్ధిని కాంక్షించే పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆతిథ్యంలో 33 జిల్లాలకు చెందిన క్రీడాకారులు పోటీలకు హాజరయ్యారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడా జ్యోతిని అందించగా.. ముఖ్య అతిథులుగా హాజరైన మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, కలెక్టర్ ప్రావిణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిలు క్రీడాజ్యోతిని వెలిగించి, క్రీడా పతాకాన్ని ఎగురవేసి క్రీడలను ప్రారంభించారు. అనంతరం శాంతి కపోతాలను ఎగురవేశారు. నంతరం క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు, ఆయా జిల్లాలకు సంబంధించిన క్రీడాకారులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్, సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి క్రీడలను పటాన్ చెరు వేదికగా నిర్వహించడం పట్ల స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని అభినందించారు. నిరంతరం క్రీడల అభివృద్ధిని కాంక్షించే ఎమ్మెల్యే లభించడం పటాన్ చెరు ప్రజల అదృష్టం అన్నారు.150 కోట్ల జనాభా కలిగిన భారత దేశంలో క్రీడాకారుల ప్రాతినిధ్యం అతి స్వల్పమన్నారు. ఒలంపిక్ క్రీడల్లో భారతదేశ విజయాల సంఖ్య పెరగాలంటే విద్యార్థి దశనుండే చదువుతోపాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 2036 ఒలింపిక్స్ క్రీడలను భారతదేశంలో నిర్వహించేందుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని తెలిపారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని కోరారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ.. రాష్ట్ర జాతీయస్థాయి క్రీడల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచే క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారుల కోటా ద్వారా ప్రథమ ప్రాధాన్యత లభిస్తుందని అన్నారు. సొంత



నిధులు వెచ్చించి రాష్ట్రస్థాయి క్రీడలను పటాన్ చెరు వేదికగా నిర్వహించడం పట్ల ఎమ్మెల్యే ను ఆమె అభినందించారు. క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ పటాన్ చెరు నియోజకవర్గాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. రాబోయే రోజుల్లో జాతీయ క్రీడలకు సైతం పటాన్ చెరు వేదికగా నిలువబోతోందని సంతోషం వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తూ జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు ఆర్థిక సహకారం అందించడంతోపాటు వారి ప్రతిభను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో మినీ స్టేడియాలు నిర్మించి క్రీడాకారులకు భరోసా అందిస్తున్నామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎస్పీ పరితోష్ పంకజ్ లు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు, కలెక్టర్ ప్రావిణ్య, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, ఎస్పీ పరితోష్ పంకజ్ లు వాలీబాల్ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు. పటాన్ చెరు డిఎస్పి ప్రభాకర్, సీఐ వినాయక్ రెడ్డిలు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాజేందర్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సీనియర్ నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 18 న బీసీ బంద్ కు సంపూర్ణ మద్దతూ ప్రకటిస్తున్నాం.

.అలిగే జీవన్ రిపబ్లిక్ పార్టీ అఫ్ ఇండియా

ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు.



**కల్హే ర్. 16.అక్టోబర్‌ట ప్రజా జ్యోతి ఈ** ఈ నెల 18 న రాష్ట్ర బీసీ బంద్ 14 స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సంఘాల కు రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు అలిగే జీవన్ సంపూర్ణ మద్దతూ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల తో మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బీసీ ల జనాభా దమాషా ప్రకారం 42 రిజర్వేషన్లు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. తరతరాలు గా వెనుకబడిన జాతులకు చట్ట సభలలో రాజకీయ రిజర్వేషన్లు బీసీ ల కు కేటాయించాలని డిమాండ్ చేశారు. మండల్ కమిషన్ అమలు కోసం కాన్షిరాం పోరాటం చరిత్ర లో గొప్ప విషయం అని, బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనారిటీ వర్గాలు ఐక్యంగా పోరాడాలని తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా బీసీ సంఘాల కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు.

## పిల్లల్లో పోషకాహార స్థితిని మెరుగుపరచాలి



**అల్లాదుర్గం అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి)** మండల కేంద్రమైన అల్లాదుర్గం వెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం పోషణ్ అభియాన్ ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్నప్రాసన, సామూహిక అక్షరాభ్యాసం చేశారు. సూపర్వైజర్ నాగమణి జంక్ ఫుడ్ పై అంగన్వాడి సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ జయలక్ష్మి అంగన్వాడి సిబ్బంది గర్భిణులు, బాలింతలు, పిల్లలు, కిశోర బాలికలు, పాల్గొన్నారు.

## పాత నేరస్తులకు సీఐ కౌన్సిలింగ్.



**అల్లాదుర్గం అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి)** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని ఆ గ్రామాలకు చెందిన పాత నేరస్తులకు సిఐ రేణుక రెడ్డి గురువారం పోలీస్ స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. వారు మాట్లాడుతూ సమాజంలో విలువలతో సత్ప్రవర్తనతో జీవించాలని, చట్టవ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని సూచించారు. పెట్రోలింగ్ సిబ్బంది ఎప్పటికీ పాత నేరస్తులపై నిఘ పెట్టాలని మళ్లీ కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్సై శంకర్ , ఏ ఎస్ ఐ గాలయ్య తదితరులు ఉన్నారు.

# పోషణతో పుష్టి ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యం

-గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల్లో
పౌష్టికాహార అవగాహన అవసరం
కలెక్టర్ పి. ప్రావీణ్య.
పిల్లలు బాగుంటేనే దేశం బాగుంటుంది ఎంపీ రఘునందన్ రావు.
ఆరోగ్య సమాజ నిర్మాణంలో అంగన్వాడీ
సిబ్బంది పాత్ర కీలకం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి (అక్టోబర్16)** గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల్లో పౌష్టికాహార లోపాలను తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'పోషణ అభియాన్' కార్యక్రమం ఫలితాలను ఇస్తున్నదని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. పటాన్‌చెరువులో గురువారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి పోషణ మాసం ముగింపు కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, పౌష్టికాహార అవగాహన పెంచడంలో అంగన్వాడీ సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని అభినందించారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెలను పోషణ మాసంగా నిర్వహిస్తూ, గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈసారి సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 16 వరకు పలు కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయని వివరించారు.ప్రతి నెల పిల్లల బరువు, ఎత్తు కొలతలు సక్రమంగా నమోదు చేసి, రిపోర్టులు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు అయిన పిల్లలకు సమీప పిహెచ్ సి కేంద్రాల్లో వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. శ్యామ్ పిల్లల సంఖ్యను తగ్గించే దిశగా అంగన్వాడీ సిబ్బంది, వైద్యుల సమన్వయంతో కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ, "పిల్లలు బాగుంటేనే దేశం బాగుంటుంది. భావి భారత పౌరులు



ఆరోగ్యవంతంగా ఎదగాలంటే పోషకాహార అవగాహన తప్పనిసరి. మన పెరటి తోటల్లో లభించే ఆకుకూరలు, కూరగాయలు, పప్పుదినుసులు వంటి స్థానిక ఆహారాలను వినియోగించడం ద్వారా అనేక పోషక లోపాలను నివారించవచ్చు" అని సూచించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అంగన్ వాడి సిబ్బంది పాత్ర మరువలేనిదని చెప్పారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల్లో పౌష్టికాహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం అభినందనీయం అని పేర్కొన్నారు. పోషణ మాసం ముగింపు సందర్భంగా 300 మంది గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, 50 మంది పిల్లలకు అక్షరాభ్యాసం, మరో 50 మంది పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి లలిత కుమారి, సీడీపీఓ జయరాం నాయక్, కార్పొరేటర్ లు కుమార్ యాదవ్, పుష్ప సీడీపీఓలు చంద్రకళ, ప్రియాంక, సుశీల, మధులిక, సూపర్ వేజర్ లు అంగన్ వాడి టీచర్లు, హెల్పర్ లు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ కల్లుతో ప్రజల ప్రాణాలతో చెలగాటం.



మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ....
చోద్యం చూస్తున్న పోలీసులు....

**అల్లాదుర్గం అక్టోబర్ 16(ప్రజాజ్యోతి)**జాతీయ రహదారిని సైతం వదలకుండా మత్తు పానీయాలను విక్రయిస్తూ సంపాదనే లక్ష్యంగా ముందుకు సాగుతున్న వైనం ఇది. అల్లాదుర్గం మండలంలో కల్తీకల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. స్వచ్ఛమైన కల్లుకు బదులు ప్రాణాంతకమైన మత్తు పదార్థాలను కలుపుతూ కృత్రిమ కల్లును తయారు చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ధనర్జనే లక్ష్యంగా కొందరు వ్యాపారులు కల్తీ కల్లు తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. గీత కార్మికులకు శిక్షణ లేకుండా లైసెన్సులు ఇవ్వడం వల్ల నిజమైన కార్మికులకు అన్యాయం జరుగుతుందని విమర్శలు ఉన్నాయి.అల్లాదుర్గం మండలంలోని చిల్వర్,ముస్లాపూర్, మందాపూర్ కాయిదం పల్లి, రాంపూర్, సీతానగర్, ముప్పారం, అల్లాదుర్గం, బహిరన్ దిబ్బ తదితర గ్రామాలలో కల్తీకల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నాయని స్వచ్ఛమైన కల్లుకు బదులు చెట్ల నుండి తీసిన కొద్దిపాటి కల్లులో, కృత్రిమ ప్రాణాంతక మత్తు పదార్థాలు కలుపుతూ గ్రామీణ ప్రాంత ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు



తూతూ మంత్రంగా తనిఖీలు చేయడం తప్ప చర్యలు తీసుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజల విమర్శలు వినిపిస్తున్నాయి. ఆల్ఫోజలం, డైజోఫామ్ లాంటి రసాయనతో కల్లు తయారు చేయడం వల్ల సేవించేవారు మత్తులోకి వెళ్లిపోవడం, అనారోగ్య సమస్యల కు గురికావడం, కాకుండా ప్రమాదాలకు కూడా గురవుతున్న సందర్భాలు ఉన్నాయి. మోకాళ్ళ నొప్పులు, బుద్ధి మందగించడం, బిపి షుగర్ లాంటి, వ్యాధుల దరిచేరి ఆస్కారం ఉండడమే కాకుండా, మత్తులో ఏం చేస్తున్నారో వారికే తెలియని పరిస్థితి, కల్తీ కల్లు తో ఎన్నో నష్టాలు జరుగుతున్న సందర్భాలు అనేకం. కల్లు సేవించే వారికి పైనుండి డైజోఫామ్, క్లోరోఫాములు అధికంగా వేయడంతో మత్తులో రోడ్డు జరుగుతున్న సందర్భాలు అనేకం.ఇంట్లో గొడవలు పడి ఆత్మ హత్య లు సైతం జరుగుతున్నాయి. దీంతో పలు కుటుంబాలు చిన్నభిన్నమవు తున్నాయి. ఎక్సైజ్ అధికారులు ఆయా ప్రాంతాల్లో తూతూ మంత్రంగా కల్లు దుకాణాలు తనిఖీ చేస్తూ మామూళ్లు తీసుకుంటూ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు, నిఘా విభాగం వారు స్పందించి కల్తీకల్లు పై నిగా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## తాలూకా వీరశైవ లింగాయత్ అధ్యక్షులుగా ఆగూర్ శివరాజ్



**జహీరాబాద్, అక్టోబర్ 16( ప్రజా జ్యోతి న్యూస్ )**నియోజకవర్గం వీర శైవ లింగాయత్ సమాజ్ అధ్యక్షులుగా ఆగూర్ శివరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక బసవేశ్వర ఫంక్షన్ హాల్ లో గురువారం నాడు ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలు జిల్లా వీరశైవ లింగాయత్ సమాజ్ అధ్యక్ష కార్యవర్గం, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు అరుణ కౌలాస్, కార్యదర్శి పద్మజ, స్థానిక లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో జరిగాయి. ఇందులో జిల్లా నుండి అధ్యక్షులు ఇప్పేపల్లి నరసింహు లు, ప్రధాన కార్యదర్శి కొంక రాజేశ్వర్, కోశాధి కారి పోలీస్ సంతోష్ పటేల్, యువజన ప్రధాన కార్యదర్శి రామోజీ నవీన్, స్థానిక లింగాయత్ సమాజ్ అధ్యక్షులు రాజశేఖర్ శెట్కర్, ప్రధాన కార్యదర్శి ఆర్ సుభాష్ సమక్షంలో జరిగిన ఎన్నికలలో జహీరాబాద్ నియోజకవర్గం మండలాల వారీగా కూడా ఎన్నికలు నిర్వహించారు. ఇందులో భాగంగా జహీరాబాద్ నియోజకవర్గ వీరశైవ లింగాయత్ సమాజ్ అధ్యక్షులుగా ఆగూర్ శివరాజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే కోహీర్ మండలం నుండి బిల్లాపాటి విజయకుమార్, మండల అధ్యక్షునిగా ఎన్నుకోగా మొగడంపల్లి మండల అధ్యక్షులుగా ఎం రా%శీ%శెట్టి, ప్రధాన కార్యదర్శిగా ఎల్ విజయ్ కుమార్ ఝరా సంగం మండల అధ్యక్షునిగా పట్లోళ్ల రవి పటేల్,ప్రధాన కార్యదర్శిగా పొట్లోళ్ల పరమేశ్వర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మిగిలిన కార్యవర్గానికి అధ్యక్షులు త్వరలో ప్రకటిస్తారని సమావేశం ప్రకటించింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఆగూర్ శివరాజ్ మాట్లాడుతూ తనమీద ఉన్న నమ్మకంతో జిల్లా, స్థానిక అధ్యక్ష కార్యవర్గానికి, మండల సభ్యులందరికీ తన ధన్యవాదాలు తెలిపారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ వెంకటయ్య
పశుసంవర్ధక మండల వైద్యాధికారిని రేఖా రసజ్ఞ



**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) అక్టోబర్ 16** జిల్లావ్యాప్తంగా జరుగుతున్న పాడి పశువులకు గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాలో భాగంగా గురువారం ఉదయం పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ వెంకటయ్య శెరిలా గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ఎలా జరుగుతోంది అనే విషయాన్ని పరిశీలించారు. అక్కడి పాడి రైతులతో మాట్లాడి పశువైద్యం అందుతున్న విధివిధానాల పట్ల విచారణ చేశారు.ఈ సందర్భంగా టీకాలు సరిగా ఇస్తున్నారా లేదా తదితర వివరాలను పరిశీలించారు. అలాగే రిజిస్టర్ లో నమోదు ప్రక్రియను తనిఖీ చేశారు. రైతులందరూ తమ పాడి పశువులకు టీకాలు ఇప్పించుకోవాలని వెంకటయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ మండల వైద్యాధికారిని రేఖారాస్యజ్ఞ, సహాయ అధికారి ఫజల్, సిబ్బంది పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ డిపో మేనేజర్ మల్లేశం.

**డి ఎం నారాయణఖేడ్ నుండి. వరంగల్ బదిలీ**

**కల్హే ర్. 16. అక్టోబర్ ట(ప్రజా జ్యోతి ఊ** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ పట్టణ కేంద్రంలో ఉన్న ఏకైక బస్సు డిపో మేనేజర్ గారు గత 3 సంవత్సరాల పాటు నారాయణఖే డిపోకు. ఎన్నో సేవలందించారు సమయ అనుసారం ప్రజలతో మమేకమై వారి అనుకూలమైన పరిస్థితులు పండగ వాతావరణంలో బస్సు సేవలను అందించిన వ్యక్తిగా పల్లె పట్నం తేడా లేకుండా అందరికీ అనుకూలమైన సమయంలో తమ సిబ్బందిచే సకాలంలో బస్సు సేవలను వారికి అందుబాటులో ఉంచి అందరి మన్నలను అందుకున్న డిపో మేనేజర్ మల్లేశం .అన్ని రూట్లో బస్సులు వేసిన ఘనత మన డిపో మేనేజర్ మల్లేశం గారిది.. మహా పుణ్యక్షేత్రాలైన అరుణాచలం శ్రీశైలం తిరుపతి షిరిడి సాయి పండరీపురం వేములవాడ తదితర పుణ్యక్షేత్రాలకు భక్తుల యొక్క అవసరాల నిమిత్తం సేవలు అందించిన ఘనకీర్తి కలిగిన డిపో మేనేజర్ గారికి నియోజకవర్గ ప్రజల తరపున అభినందనలు శుభాభినందనలు. ఉద్యోగరీత్యా బదిలీ సహజం.. ప్రతి ఒక్క ఉద్యోగం బాధ్యతగా పనిచేయడమే లక్ష్యంగా ఉన్న వ్యక్తులకు ప్రజలు సిబ్బంది అందరూ జ్ఞాపకం ఉంచుకుంటారని తోటి సిబ్బంది కొనియాడారు నారాయణఖేడ్ చుట్టుపక్కల ప్రాంత ప్రజలు అడిగిన వెంటనే ప్రతి గ్రామానికి బస్సు ఏర్పాటు చేయడం జరిగినది. 17వ తారీకు శు క్రవారం రోజున డిపో మేనేజర్ మల్లేశం గారికి. మధ్యాహ్నం రెండు గంటలకు. డిపో మేనేజర్ కార్యాలయం ప్రక్కన ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది నారాయణఖేడ్ డిపో



ఉద్యోగులందరూ డిఎం బదిలీపై వెళ్లడం జరుగుతుంది. తెలిసిన వెంటనే అందరూ ఉద్యోగులు చాలా బాధపడుతున్నారు. నారాయణఖేడ్ ఆర్టీసీ డిపో ఉద్యోగులందరూ ప్రతి వ్యక్తి కన్నీరు కార్చారు. అన్ని డిపార్ట్మెంట్ల సంబంధించిన సిబ్బంది తప్పకుండా హాజరై డిపో మేనేజర్ మల్లేశం ఘనంగా వీడ్కోలు పలుకుదాం.

## పశుపోషకులు.గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పై అవగాహన కలిగించిన పశువైద్యాధికారులు

**కల్హే ర్. 16. అక్టోబర్ట ప్రజా జ్యోతి ఊ** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ లో గురువారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ కోసం టీకాలు వేశారు. ఇట్టి కార్యక్రమానికి ప్రత్యేకంగా పశు వైద్య సిబ్బంది నారాయణ.గోపాలమిత్ర గుర్రపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం గాలికుంటు వ్యాధి వలన పశువులకు వచ్చే వ్యాధులపై అంశాలపై అవగాహన కలిగించారు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మంచి అవకాశాలను అంది పెంచుకోవాలని గోపాలమిత్ర గుర్రప్ప శ్రీనివాస్ మాట్లాడుతూ.. పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది నారాయణ, రైతు వెంకట్ రెడ్డి,



గ్రామానికి చెందిన పలు రైతులు ఆసక్తి చూపుతున్న రైతు పశుపోషణ పై అవగాహన సదస్సులో పాల్గొన్నారు.

## అక్టోబర్ 18న తెలంగాణ బంద్‌కు బీసీ జేఏసీ పిలుపు

**బీసీ రిజర్వేషన్ల కోసం ఐక్యంగా నిలుద్దాం...**

**నేషనల్ బీసీ సంగం రాష్ట్ర కార్యదర్శి విగ్రం రాజన్ గౌడ్...**

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ** ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు నిలిపివేసిన హైకోర్టు తీర్పుపై బీసీ సమాజం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలో అక్టోబర్ 18, 2025 (శనివారం) రాష్ట్రవ్యాప్తంగా బీసీ జేఏసీ బంద్‌కు పిలుపునిచ్చింది. నేషనల్ బీసీ సంగం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి విగ్రం రాజన్ గౌడ్ మాట్లాడుతూ, “బీసీ సమాజ హక్కుల కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలి. ఇది కేవలం బంద్




కాదు మన స్వాభిమాన పోరాటం అని పిలుపునిచ్చారు. బీసీ విద్యార్థి సంఘాలు కూడా ఈ బంద్‌కు మద్దతు తెలుపుతూ, రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలు స్వచ్ఛందంగా తరగతులు, కార్యక్రమాలు నిలిపివేసి ఐక్యతను ప్రదర్శించాలని కోరాయి. విద్యార్థులే సమాజ భవిష్యత్తని, వారి మద్దతు ఈ ఉద్యమానికి బలాన్నిస్తుందని నాయకులు పేర్కొన్నారు. నాయకులు బంద్‌ను శాంతియుతంగా విజయవంతం చేయాలని, బీసీ సమాజానికి సమాన హక్కులు, సరైన ప్రతినిధిత్వం కల్పించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు...

## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని,విద్యార్థులకు ఏకరూప యూనిఫామ్స్ అందించిన ప్రముఖ సంఘ సేవకులు,,,,

**తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త**




శివ్వంపేట మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల114 మంది విద్యార్థిని, విద్యార్థులు ప్రముఖ సంఘ సేవకులు, తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి ఏకరూప యూనిఫామ్స్ (దుస్తులు)అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా పబ్బా మహేష్ గుప్త కు కళాశాల ప్రిన్సిపల్ శైలజ విన్నపు మేరకు కళాశాలకు డెస్క్ ల్యాప్టాప్ త్వరలో అందిస్తానని తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటదని తాజా మాజీజడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా అన్నారు. కళాశాల విద్యార్థిని విద్యార్థులు మంచిగా చదువుకొని జిల్లాలో మంచి ర్యాంకులు తీసుకురావాలని కోరారు, శివ్వంపేట కళాశాలకు పేరు వచ్చేలా కళాశాల అధ్యాపకులకు విద్యార్థులకు కార్యక్రమానికి విచ్చేసిన నాయకులు సూచించారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులురాజా రమణగౌడ్, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్,స్థానిక సర్పంచ్ తాజా మాజీ పత్రాలశ్రీనివాస్ గౌడ్,తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మా వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగళ్ల లక్ష్మీ నరసయ్య పిఏ సి ఎస్ డైరెక్టర్, పాపమొల్ల యాదగౌడ్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన మాజీ సర్పంచులు,కొంతన్ పల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, మగ్దుం పూర్ మాజీ సర్పంచ్ సోము అశోక్, దంతన్ పల్లి, మాజీ సర్పంచ్, దుర్గేష్, తాజా మాజీ వార్డ్ సభ్యులు, బాసంపల్లి పోచగౌడ్ వంజరి కొండల్, కొవ్వూరి వెంకటేష్, ముయ్యడిసింహం, కమలయ్య గారి లక్ష్మీనారాయణ, పంబాల సంతోష్, అలాగే బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, నాగేశ్వరరావు బాసంపల్లి రామాగౌడ్, త్రినేష్ గౌడ్ రవినాయక్ నవీన్ అశోక్, అరిగే ముత్యాలు పి ఎం జి యువసేన సభ్యులు కళాశాల సిబ్బంది కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వచ్చిన అతిథులను కళాశాల తరుపున సన్మానించారు.